


ఆర్ఎన్ఐ/2009/ 28733

స్థాపితం : 2003


# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 23 సంచిక: 96 తిరుపతి తేది : బుధవారం 15 జూలై 2026 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS

## వచ్చే ఏడాది పోలవరం పూర్తి కావాల్సిందే

**- పర్యాటకంగా పోలవరం ప్రాంతం అభివృద్ధి**
**- అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు**



**అమరావతి-ఆంధ్రనాడు, జూలై 14 :**

వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పర్యాటక అభివృద్ధిపై తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు సహా పరిసర ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధిపై ఇరిగేషన్ శాఖ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఆయన కీలకంగా చర్చించారు.


ఈ మేరకు ప్రాజెక్టు పనులకు అనుబంధంగా పర్యాటక పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పోలవరం నుంచి ఎగువన ఉన్న భద్రాచలం సమీపం వరకు పర్యాటక అభివృద్ధిపై అధికారులతో కీలక చర్చ జరిపారు. ఏపీ పరిధిలో గోదావరి నదికి, ప్రాజెక్టుకు ఇరువైపులా పర్యాటక అభివృద్ధిపై దిశానిర్దేశర చేశారు. సమృద్ధిగా నీటి వనరులు, పచ్చని కొండలు, అటవీ ప్రాంతాలతో

- మిగతా 2లో..

## డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ రిజల్ట్స్

**- నెలవారీ ఆర్థిక నివేదికలతో ఆశించిన పురోగతి**
**- అర్జీల పరిష్కారం, క్షేత్ర స్థాయి పర్యటనలు తప్పనిసరి**
**- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి**
**- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**




**అమరావతి-ఆంధ్రనాడు, జూలై 14 :**

డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ రిజల్ట్స్ సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. డేటా డ్రివెన్ గవర్నెన్సు ఆధారంగా పాలనను మరింత సులభతరం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. దీని కోసం దేశంలోనే మొదటిసారిగా మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ నెలా... నెలవారీ ఆర్థిక నివేదికలను విడుదల చేస్తామని దానికి అనుగుణంగా రాష్ట్ర పురోగతి కోసం ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో ఎంఈఆర్‌పై నిర్వహించిన సమావేశంలో సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నెలవారీ ఆర్థిక నివేదికల ద్వారా ఎప్పటికప్పుడు రెవెన్యూ రాబడులను అంచనా వేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అధికారులు, ఉద్యోగుల నెలవారీ పనితీరును, నైపుణ్యాలను కూడా ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని ముందుకు వెళ్తామన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 2019-2024 మధ్య అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. రాష్ట్రంలో

- మిగతా 2లో..



## వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

**- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**

**కాకినాడ -ఆంధ్రనాడు, జూలై 14 :**

వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి(73) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సమస్యలతో గత నెల 16న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చేరారు. అప్పటి నుంచి అక్కడ ముద్రగడకి చికిత్స జరుగుతోంది. అయితే సాయంత్రం పరిస్థితి విషమించడంతో ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. ముద్రగడ స్వస్థలం

- మిగతా 2లో..




## బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు

**- క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఫిర్యాదుల సమాచారం**
**- ఫైళ్ల క్లియరెన్స్ పేరిట అభివృద్ధి ఆలస్యం కాకూడదు**
**- అవకాశాలు అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు**
**- 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 20 శాతం వృద్ధి నమోదు**
**- ఆర్టీజీఎస్ సమీక్షలో దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి -ఆంధ్రనాడు, జూలై 14 :**

ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ అనుసంధానం ద్వారా అవసరం లేని బిజినెస్ రూల్స్‌ను సంస్కరించుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బిజినెస్ రూల్స్ రీ డ్రాఫ్ట్ చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసి సంస్కరణలు తీసుకురావాలని సీఎం నిర్దేశించారు. సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు, రాష్ట్రంలో యూరియా లభ్యతపై ముఖ్యమంత్రి సమీక్షించారు. దేవాదాయ, రహదారులు భవనాలు, ఏపీఎస్ఆర్టీసీ, రవాణా, అగ్నిమాపక, వ్యవసాయ శాఖలు అందిస్తున్న వివిధ సేవలు, ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న సంతృప్త స్థాయిపై సీఎం సూచనలు జారీ చేశారు. ప్రోయాక్టివ్ గవర్నెన్సు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్నతాధికారులు సరైన నాయకత్వం అందిస్తేనే చిట్టచివరి వ్యక్తి వరకూ పాలనా ఫలితాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మెరుగైన ఫలితాలు అందేలా నిర్ణయాలు ఉండాలని సీఎం సూచించారు. దేవాదాయశాఖలో ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మికతను మరింత పెంచేలా చర్యలు

- మిగతా 2లో..



## ఐదేళ్ళ వైసిపి పాలనలో 270మంది మత్స్యకారుల మృతి

**- ప్రకృతి వైపరీత్యాలతోనూ అనేక మంది మృత్యువాత**
**- వాటికి జగన్‌ను తాము ఏనాడూ బాధ్యులను చేయలేదు**
**- జగన్ విశాఖ పర్యటనపై మండిపడ్డ మంత్రి అచ్చన్న**

**అమరావతి -ఆంధ్రనాడు, జూలై 14 :**

ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి అనేక మంది మత్స్యకారులు చనిపోయారని, విపత్తుల కారణంగా మొత్తం 270 మంది మృతిచెందారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అయితే, జగనే వారిని చంపేశారని అంత అవివేకంగా తాము మాట్లాడమని అన్నారు. నాడు మృతిచెందిన 270 మందిలో ఏ ఒక్క కుటుంబాన్ని ఇప్పటివరకు ఎందుకు పరామర్శించలేదని జగన్‌ను మంత్రి అచ్చెన్న ప్రశ్నించారు. విశాఖలో పర్యటించిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మొలసి కన్నీరు కాలర్చడంపై అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం అయ్యారు. మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక

- మిగతా 2లో..



## 201 కుటుంబాల వందేళ్ల సమస్యకు పరిష్కారం

**- పుల్లడిగుంట గ్రామ ప్రజలకు తీపి కబురు**
**- నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు**
**- శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కుంగుంది బాటలో పుల్లడిగుంట**
**మంత్రి అనగాని సత్యప్రసాద్**

2లో

## ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

**- పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి**
**- త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్ష**




**అమరావతి -ఆంధ్రనాడు, జూలై 14 :**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ముంబయిలో పరామర్శించారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని కోకిలాబెన్ ధీరూ భాయ్ అంబానీ ఆస్పత్రిలో కోలుకుంటున్న డిప్యూటీ సీఎంను మంత్రి దుర్గేష్ స్వయంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యం పట్ల

- మిగతా 2లో..



## జగన్ ఇకనైనా శవరాజకీయాలు మానుకోవాలి

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు**

2లో

## వచ్చే ఏడాది పోలవరం
# పూర్తి కావాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)
పోలవరం మంచి పర్యాటక కేంద్రంగా నిలిచే అవకాశం ఉందని అధికారులకు సీఎం తెలిపారు. పలు ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పర్యాటక రంగంలోనూ పోలవరం ఖ్యాతిని చాటేలా ప్రణాళిక ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రివర్‌ఫ్రంట్ టూరిజం, అడ్వెంచర్ టూరిజానికి ఈ ప్రాంతం అత్యంత అనుకూలమని నిప్పాన్ కోయి ఇండియా సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్‌కు సమృద్ధిగా ఉన్న అవకాశాలను ఆయనకు వెల్లడించారు. అనంతరం కేబుల్–స్టేడ్ బ్రిడ్జి డిజైన్, స్పిల్‌వే బ్యూటిఫికేషన్‌తో పాటు మాస్టర్ ఎ÷–లాన్‌పై ఆ సంస్థ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే పోలవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధిపై కీలక విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

# వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)
తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పనిచేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. తండ్రి మరణానంతరం 1977లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి విజయం సాధించారు. 1982లో తెదేపాలో చేరిన ముద్రగడ.. 1983, 1985, 1989 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం ఆ పదవితో పాటు తెదేపాకు రాజీనామా చేశారు. ప్రజారక్షణ సమితి, తెలుగునాడు పార్టీలను ముద్రగడ పద్మనాభం స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు. కాపు ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన ఆయన.. ఆ సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం దీక్ష చేశారు. 2016లో తునిలో కాపు ఐక్య గర్జన సభ నిర్వహించారు.

# ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

(మొదటిపేజీ తరువాయి)
తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవ గురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకితభావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో మంత్రి దుర్గేష్ తో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ (ఏపీఎంఎస్ఐడీసీ), చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు..

## ఐదేళ్ల వైసిపి పాలనలో
# 270మంది మత్స్యకారుల మృతి

(మొదటిపేజీ తరువాయి)
హక్కు జగన్‌కు లేదని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..'గొడ్డలి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నేడు విశాఖ పర్యటనకు వెళ్లారు. మీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఓ వ్యక్తిని తన వాహనంతో ఢీకొట్టాడు. వైద్యం చేయించకపోవడంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ఆ వ్యక్తిని పలకరించడానికి వెళతావేమో అనుకున్నా. గొడ్డలి పార్టీ అబద్దాల పునాదులపై పుట్టింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల విశాఖలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. అలాంటి విపత్తుల సమయంలో వెంటనే స్పందించి వారి ప్రాణాలు కాపాడే చరిత్ర సీఎం చంద్రబాబు నాయుడిది. ప్రభుత్వం వెంటనే స్పందించినా సాంకేతిక కారణాల వల్ల మత్స్యకారుల బోటు ఎక్కడ మునిగిపోయిందో తెలియక కాపాడలేకపోయాం అన్నారు. నెల 4వ తేదీన ఉదయం 10:30 గంటలకు బోటు గల్లంతైనట్లు మాకు సమాచారం అందింది. ప్రమాదాలు జరగకూడదనే ఉద్దేశంతో ప్రతి బోటుకు ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేశాం. విపత్తు వచ్చినప్పుడు ట్రాన్స్‌పాండర్‌ను నొక్కితే సమాచారం తెలుస్తుంది. ట్రాన్స్‌పాండర్‌ను నొక్కిన వెంటనే వారు ఏ ప్రాంతానికి వెళ్లారో తెలుసుకుని, 11:30 గంటలకు కోస్ట్ గార్డ్, నేవీకి సమాచారం ఇచ్చి ఆపరేషన్ ప్రారంభించాం. నేడు కిలోమీటర్లకు, నాటికల్ మైళ్లకు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారు. 11 నాటికల్ మైళ్ల దూరంలో సంఘటన జరిగింది. వెంటనే మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి బాధిత కుటుంబసభ్యుల వద్దకు, పోర్టు వద్దకు పంపాం. 30 ఏళ్లుగా ఏ సంఘటన జరిగినా వెంటనే అక్కడ ఉండే వ్యక్తి అచ్చెన్నాయుడు. నీ పాలనలో 270 మంది చనిపోతే కనీసం పరిహారం ఇవ్వలేదు. వైసీపీ అధికారం కోల్పోయాక ఎన్డీఏ ప్రభుత్వం ఆ పరిహారం ఇచ్చింది. మీకు తల్లి లేదు, చెల్లి లేదు, బాబాయి లేరు.. అందర్నీ చంపేస్తావు. చిన్నా, పెద్దా తేడా లేకుండా మీ మంత్రి (సీదిరి అప్పలరాజు) నాడు మాట్లాడారు. మీ మాజీ మంత్రి కుమారుడు ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతోనే దానయ్య చనిపోయారు. వెంటనే ఆస్పత్రిలో చేర్చి ఉంటే దానయ్య బతికేవారు. మేము మాత్రం గల్లంతైన ఏడుగురిలో ఓ మత్స్యకారుడిని సురక్షితంగా కాపాడాం. ఆస్పత్రికి తరలించి మంచి చికిత్స అందించాం. జగన్ చేసే చౌకబారు వ్యాఖ్యలను నమ్మేందుకు ఆంధప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని మంత్రి అచ్చెన్న చెప్పుకొచ్చారు.

## జగన్ ఇకనైనా
# శవరాజకీయాలు

**విశాఖపట్నం–ఆంధ్రనాడు, జూలై 14 :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. విశాఖ పర్యటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికైనా గొడ్డలి పార్టీ అధ్యక్షుడు శవ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. నేడు జగన్ రెడ్డి.. విశాఖపట్నానికి ఎందుకు వస్తున్నారో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఒక్క మత్స్యకారుడికి కూడా న్యాయం చేయలేదని విమర్శించారు. వారికి చట్ట ప్రకారం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. అసలు మత్స్యకారులకు జగన్ రెడ్డి ఏం చేశారో సమాధానం చెప్పాలని పల్లా అన్నారు. మత్స్యకార నిధులను కూడా జగన్ డైవర్ట్ చేశారని ఆరోపించారు. ఇప్పుడు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి ప్రమాద ఘటన గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జగన్ రాజకీయాలు చేయడం కోసమే విశాఖకు వస్తున్నారని పల్లా శ్రీనివాస రావు వ్యాఖ్యానించారు.

## డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో
# రియల్ టైమ్ రిజల్ట్స్

(మొదటిపేజీ తరువాయి)
విధ్వంసం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం రెండేళ్లుగా సమిష్టిగా పనిచేసాం. ప్రభుత్వ ఆలోచనల్ని అధికార యంత్రాంగం సమర్ధంగా అమలు చేసింది. క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పుల్ని కొంతవరకు సాధించగలిగాం. మరిన్ని రంగాల్లో మరింతగా మెరుగుపడాలి. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర–2047 విజన్ రూపకల్పన చేశాం. తలసరి ఆదాయం, జీఎస్డీపీ లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. సుపరిపాలన అందించేలా ప్రతీ సోమవారం ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలతో పాటు 4 సార్లు మంత్రులు, కార్యదర్శుల సమావేశాలు, 7 సార్లు కలెక్టర్ల సదస్సులు నిర్వహించాం. 19 ఎస్ఐపీబీ సమావేశాలు, 52 కేబినెట్ సమావేశాల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయింది. మేం అధికారంలోకి వచ్చాక పరిస్థితిలో మార్పు తెచ్చాం. దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగాయి. వనరుల్ని సమర్ధంగా వినియోగించుకోవాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఏపీని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టాలనే ఆలోచనతో పనిచేస్తున్నాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ఇలా అన్ని జిల్లాల్లో అపారమైన వనరులు, పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్, సిలికా, గ్రానైట్ , బాక్సైట్ సహా విలువైన వనరులను వాల్యూ అడిషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ఇన్నోవేషన్ ద్వారా మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీ, వనరులు, నాలెడ్జి మన దగ్గర ఉన్నాయి. దానిని అందిపుచ్చుకునే నాయకత్వం మనకు కావాలి. పాలసీలు తీసుకురావటం సులభమే అయినా వాటిని అమలు చేయటమే అత్యంత కీలకం. ఇక నుంచి నెల వారీ ఆర్థిక నివేదికల ద్వారా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. ప్రతీ నెలా ఒకసారి కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశం ద్వారా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించుకుందాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అర్జీలు వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన**

'గత పాలనలో కొన్ని ప్రభుత్వ శాఖల్లో పనితీరు మెరుగ్గా లేకపోవటంతో ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు వచ్చాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ ద్వారా ఈ అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన కలిగించాలి. గత పాలకుల వల్ల రెవెన్యూ శాఖలో అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. భూ వివాదాలకు సంబంధించిన అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సి వచ్చింది. పీజీఆర్ఎస్‌లో జీరో పెండెన్సీ అనేది లక్ష్యం కావాలని అన్ని శాఖలకూ నిర్దేశిస్తున్నాను. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి లాంటి ప్రాంతాల్లో భూ సమస్యల్ని పరిష్కరించాం.

రీసర్వే ప్రక్రియ ద్వారా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతీ నెలా 9 తేదీన పంపిణీ చేస్తున్నాం. ఇంకా 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ శాఖలు అర్జీల పరిష్కారం కోసం నిబంధనల్లో మార్పులు తీసుకురావడం, లేదంటే చట్టాలను సవరించే అంశంపై విశ్లేషణ చేయాలి. మెరుగ్గా పనిచేస్తే 15 శాతం వృద్ధి రేటును సాధించే అవకాశం ఉంది. పాలన సులభతరం చేసేందుకు, రెవెన్యూ వసూళ్లు పెంచుకునేలా కొన్ని ఏఐ టూల్స్ కూడా రూపొందించాం. ఈ ఏడాది వివిధ ప్రభుత్వ శాఖల్లో 24 శాతం మేర రెవెన్యూ వసూళ్లు పెరిగాయి. జీఎస్డీపీ వృద్ధిరేటు 2017తో పోలిస్తే గత ఏడాదిలో 20 శాతం మేర పెరిగింది. కీలకస్థానాల్లో పనిచేస్తున్న కొందరు వ్యక్తులు అభివృద్ధి నిరోధకులుగా పనిచేయటం సరికాదని హెచ్చరిస్తున్నానను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**నాలుగు గోడలు దాటి వెళ్లాలి**

ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోనూ పర్యటించాలి. ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలి. మూడో ఏడాదిలోకి అడుగు పెట్టినప్పటికీ విద్యుత్ ఛార్జీలను పెంచలేదు. ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. తొలిసారి ట్రూ డౌన్‌ను కూడా అమలు చేస్తున్నాం. పట్టిసీమ నీటితో గోదావరి నుంచి కృష్ణా డెల్టా ఆయకట్టుకు నీరు అందించగలుగుతున్నాం. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి. ఎల్‌నినో కారణంగా తలెత్తిన తీవ్ర వర్షాభావ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి. ఒక మంచి అధికారి సమస్యలను పరిష్కారిస్తే...అద్భుతంగా పనిచేసే అధికారి అసలు సమస్యలనేవే తలెత్తకుండా చూస్తారనే కోణంలో అందరూ పనిచేయాలి. ముందుచూపుతో అంతా పనిచేస్తేనే మెరుగైన పాలనను, ఫలితాలను ప్రజలకు అందించగలం.

2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఆగస్టు 14 తేదీన అనకాపల్లికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తాం. సెప్టెంబరు 1వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను కూడా జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. ప్రతీ నెలా జరిగే మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ఆధారంగా ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు వెళ్దాం. రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులందరికీ అభినంద నలు తెలియచేస్తున్నానని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సమావేశానికి మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలు హాజరయ్యారు

# బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు




(మొదటిపేజీ తరువాయి)
తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాల్లో విస్తృతమైన పొటెన్షియల్ ఉందని .. సరైన ప్రణాళిక ద్వారా వీటిని గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సూచనలు ఇచ్చారు. ఈ దేవాలయాలను ఆనుకుని ఆర్థిక కార్యకలాపాలు విస్తృతంగా పెరగాలన్నారు. పర్యాటక కార్యకలాపాలు పెరిగేందుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇక నుంచి అన్ని ఫిర్యాదులకు సంబంధించి క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ అర్జీదారుకూ తగిన సమాధానం కూడా ఇవ్వాలని సీఎం సూచించారు. అగ్నిమాపక శాఖలో సేవల ప్రమాణాల్ని పెంచాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరాపై రైతు సంఘాలు, ఆర్ఎస్‌కేల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని... యూరియా దుర్వినియోగం కాకుండా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

**మానవీయ కోణంలో అర్జీల పరిష్కారం**

క్షేత్రస్థాయిలో ఉద్యోగులు, అధికారులు తప్పు చేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని బస్టాండ్‌లలోనూ ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపర్చాలన్నారు. బస్సులు ఖచ్చితమైన సమయానికి వచ్చే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. గత పాలనలో రాజకీయ కక్షతో కొందరి భూముల్ని 22ఏ కింద పెట్టి వివాదంలోకి నెట్టారన్నారు. ఇప్పటికి 27 లక్షల మందికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించామని, ఇంకా 72 లక్షల మందికి జారీ చేయాల్సి ఉందన్నారు. శెట్టిపల్లి భూ వివాదాన్ని పరిష్కరించటం ద్వారా రైతుల సమస్యలు తీరటంతో పాటు 900 కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఇలాంటి అవకాశాలనే అన్ లాక్ చేయాల్సి ఉందని సీఎం అధికారులకు సూచించారు. పీజీఆర్ఎస్‌తో పాటు వివిధ రకాలుగా వచ్చే ప్రతీ అర్జీ, ఫిర్యాదునూ మానవతా కోణంతో పరిష్కరించాలని సీఎం సూచించారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలతో పాటు వ్యక్తిగత, సామాజిక అంశాల్లో వచ్చే ఫిర్యాదులపై తగిన నిర్ణయాలు వేగంగా తీసుకోవాలన్నారు. రొటీన్‌గా ఉండే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని అన్నారు. గ్రీవెన్స్‌ల పరిష్కారం ఆధారంగా ఫిర్యాదులు తగ్గుతున్నాయా లేక పెరుగుతున్నాయో విశ్లేషించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయితే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందన్నారు. ఆర్టీజీఎస్ రూపొందించిన గవర్నెన్స్ దట్ నెవర్ స్లీప్స్ మాసపత్రికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సమీక్షకు మంత్రి పార్థసారథి వర్చువల్‌గా, ఆర్టీజీఎస్ నుంచి సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## 201 కుటుంబాల
# వందేళ్ల సమస్యకు పరిష్కారం

**అమరావతి –ఆంధ్రనాడు, జూలై 14 :** దీర్ఘకాలికంగా నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని గ్రామాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. తాజాగా వందేళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని పుల్లడిగుంట గ్రామ ప్రజలందరి సమస్యను తీర్చింది. ఈ గ్రామంలో ఉన్న 201 కుటుంబాలకు సంబంధించిన ఇళ్లు అన్ని కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. వందేళ్ల క్రితమే ఈ గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్నారు. ఎప్పటి నుండో గ్రామ పంచాయితీకి పన్నులు కడుతున్నారు. చాలా ఏళ్ల కాలం నుండి కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కార్నెపాడు రెవెన్యూ గ్రామానికి హెమ్లేట్ గా ఉన్న పుల్లడిగుంట ప్రజలు తమ సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. తోపు పోరంబోకుగా వర్గీకరించబడ్డ తమ గ్రామం మొత్తం ఉన్న ప్రాంతాన్ని నిషేధిత జాబితా నుండి తొలగించి గ్రామ ప్రాంతం గా వర్గీకరించాలని కోరుతూ ఆ గ్రామ పంచాయితీ తీర్మానం చేసి పంపిం చింది. ఈ సమస్య తీవ్రతను గమనించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసు కెళ్లగా ఆయన ఆదేశాల మేరకు అధికారులతో గ్రామ రికార్డులను పరిశీలించారు. వందేళ్ల నుండి అక్కడ ప్రజలు ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారని, 8.51 ఎకరాల్లో ఇళ్లు, అంతర్గత రోడ్లు నిర్మించి ఉన్నాయని రీ సర్వేలో తేలిందని నిర్ధారించారు. ఈ ఇళ్లకు పక్కనే ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజిద్ కూడా ఉంది. వీటితోపాటు ఎకరం 27 సెంట్లు ఖాళీ భూమి కూడా ఉంది. జిల్లా అధికారుల నుండి వచ్చిన నివేదిక ఆధారంగా తోపు పోరంబోకుగా ఉన్న భూమిని గ్రామ ప్రాంతంగా మార్చాలని, ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొనాలని, ఇళ్ల స్థలాలు ఉన్న 8.51 ఎకరాలను నిషధిత జాబితా నుండి తొలగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. అదే విధంగా పక్కనే ఉన్న ఎకరం 27 సెంట్లను ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ, ఈ స్థలం తోపాటు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజీద్ స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచాలని కోరుతూ రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రతిపాదనలు పంపగా అనుమతి లభిం చింది. దీంతో పుల్లడిగుంట వందేళ్ల సమస్యకు పరిష్కా రం చూపుతూ ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

**మున్ముందు మరిన్ని దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు పరిష్కారం**

దీర్ఘకాలికంగా పెడింగ్ లో ఉండి హక్కులకు నోచుకొని గ్రామలకు విముక్తి కల్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా శెట్టి పల్లి గ్రామంలో దశాబ్దాల కాలం నుండి హక్కుల్లేక ఇబ్బందులు పడుతున్న రెండు వేలమంది సమస్యను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగు నింపామన్నారు. అదే విధంగా బ్రిటీష్ అధికారుల చేసిన పొరపాటు కారణంగా 120 ఏళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉన్న మండల కేంద్రమైన వట్టి చెరుకూరులోని 5వేల మంది ప్రజలకు వారి ఆస్తులపై హక్కులు కల్పించామన్నారు. ఆ తర్వాత కుప్పం నియోజకవర్గంలోకి కుంగుంది గ్రామంలో 61 ఏళ్ల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి 322 మంది పేదలకు డికేటీ పట్టాలను అందజేశామన్నారు. వ్యక్తులకు కాకుండా సమూహంగా ఒకే రకమైన సమస్య ఎదుర్కొంటున్న వారికి హక్కులు కల్పించేందుకు రెవెన్యూ శాఖ విశేషంగా కృషి చేస్తోందని, మున్ముందు ఇలాంటి సమస్యలున్న గ్రామాలకు విముక్తి కల్పిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

ANDHRANADU
TELUGU DAILY

బుధవారం
15.07.2026

తిరుపతి – చిత్తూరు
అన్నమయ్య– అనంతపురం
ఆంధ్రనాడు

# ఎమ్మెల్యేను ఆహ్వానించిన రాజీవనగర్ కాలనీ వాసులు



**ఆంధ్రనాడు–పలమనేరు, జులై 14 :** పలమనేరు మండలం మొరం పంచాయతీ రాజీవ్ నగర్ కాలనిలో జరగనున్న గంగమ్మ జాతరకు విచ్చేయాలని శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని కాలనీవాసులు మంగళవారం కలసి ఆహ్వానించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలసి దుస్సాలువ కప్పి సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ నెల 16న గురువారం రాత్రి అమ్మవారి శిరస్సు మెరవణి, 17న జాతర, 18న జలది కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బయప్పగారిపల్లి సింగిల్ విండో చైర్మన్ వెంకట మునిరెడ్డి, మొరం పంచాయతీ టీడీపీ నాయకులు అనిల్ , సురేష్ బాబు, చిన్నదొరై, రాహుల్, శీనా, శరవణ, సుధాకర్, తదితరులున్నారు...

# నేటి నుంచి శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**ఆంధ్రనాడు– పలమనేరు, జులై 14 :** స్థానిక పాతపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రోడ్డులోని శ్రీ కనకదుర్గా నగర్‌లో వెలసిన శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. నేడు బుధవారం (ఆషాడ శుద్ధ పాడ్యమి) నుండి ఈ నెల 23వ తేదీ గురువారం (ఆషాడ శుద్ధ నవమి) వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కనకదుర్గాదేవి సేవా సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో



తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజులు శ్రీ కనకదుర్గమ్మ వారిని శ్రీ వారాహీ అమ్మవారి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఈ పవిత్ర రోజుల్లో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆలయ కమిటీ పేర్కొంది. కావున పలమనేరు పరిసర ప్రాంతాల భక్తులందరూ తమ కుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో కలిసి ఆలయానికి విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని, పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కనకదుర్గాదేవి సేవా సంఘం సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

## - మార్కెట్ కమిటీ చైర్మన్ జీఎం రాజు




**ఆంధ్రనాడు–గుడిపల్లి, జులై 14:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు కోరారు. మంగళవారం గుడిపల్లి మండల పరిధిలోని బెగ్గిలిపల్లి గ్రామంలో పొలం పొలిస్తోంది కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం రైతులకు రక్షణగా పంటల బీమా (క్రాప్ ఇన్సూరెన్స్) పథకాన్ని కూడా అమలు చేస్తున్నందున ప్రతి రైతు తప్పనిసరిగా బీమాలో నమోదు చేసుకుని ప్రయోజనం పొందాలని అన్నారు. ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని జీఎం రాజు పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా శ్రీ విరుపాక్షి మారెమ్మ ఆలయంలో విశేష పూజలు

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**ఆంధ్రనాడు – పుంగనూరు, జులై 14:** పుంగనూరు పట్టణంలో వెలసియున్న శ్రీ మారెమ్మ దేవత ఆల యంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారిని కాళికామాత అవతారంలో అలంకరించి అమ్మవారికి అభిషే కాలు, నైవేద్యాలు, అర్చకులు అమ్మవారికి సమర్పించారు, అధికంగా మహిళలు పూలు పండ్లతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలతో అర్చకుల ద్వారా శ్రీ మారెమ్మ అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. అమావాస్య కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని కుష్మాండ దీపాలు, నిమ్మకాయ దీపాలు వెలిగించి మహా మంగళహారతులు సమర్పించారు. అమావాస్య రోజున అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే దుష్టపీడలు తొలగి సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.





# తరుణి జన్మదిన వేళ అన్నా క్యాంటీన్‌కు చేయూత...




**ఆంధ్రనాడు–కుప్పం, జులై 14:** బిసిఎన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.సి. నాగరాజ్ మనవరాలు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్ కుమార్తె తరుణి జన్మదినాన్ని పురస్కరించుకుని కుప్పం ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని అన్నా క్యాంటీన్‌కు అవసరమైన సామగ్రిని మంగళవారం అందజేశారు. సమాజ సేవా దృక్పథంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్యాంటీన్‌లో వినియోగదారుల కోసం తాగునీటి డిస్పెన్సర్, ప్లేట్లు, స్పూన్లు, అలాగే పాత్రలను పరిశుభ్రంగా, క్రిమిరహితంగా ఉంచేందుకు స్టెరిలైజర్‌తో కూడిన వేడి నీటి హీటింగ్ యూనిట్లను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.సి. నాగరాజ్ మాట్లాడుతూ... సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కుమారి తరుణి జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. డాక్టర్ ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ... అన్నా క్యాంటీన్లలో పరిశుభ్రత, ఆరోగ్య ప్రమాణాలు, నాణ్యమైన సేవలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. అందుకే పాత్రలను వేడి నీటితో శుభ్రపరిచి క్రిమిరహితంగా ఉంచేందుకు స్టెరిలైజర్‌తో కూడిన వేడి నీటి హీటింగ్ యూనిట్లను అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కుప్పం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గంగాధరన్, అరుణ్ కుమార్, బిసిఎన్ విద్యాసంస్థల పీఆర్ఓ ప్రవీణ్ కుమార్, అన్నా క్యాంటీన్ సిబ్బంది, బిసిఎన్ విద్యాసంస్థల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో కుమారి తరుణికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యాభివృద్ధితో పాటు సమాజ సేవా స్ఫూర్తితో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

# మార్కెట్ యార్డులో అనధికార జోక్యాన్ని సహించం

## - వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ



**ఆంధ్రనాడు –ఆదోని, జులై 14:** ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అనధికార వ్యక్తుల జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ స్పష్టం చేశారు. చైర్మన్ భర్త పేరుతో పరిపాలన సాగదని, మార్కెట్ యార్డు వ్యవహారాలు నిబంధనలు, చట్టాల ప్రకారమే కొనసాగుతాయని తెలిపారు. మంగళవారం మార్కెట్ యార్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొనడాన్ని కొందరు జీర్ణించుకోలేక అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చైర్మన్ శారదను తాము ఎక్కడా అవమానించలేదని, ఆమె గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసింది ఆమె భర్త శంకర?నని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో శంకర్‌కు ఎలాంటి అధికార హోదా లేదని, చైర్మన్ భర్త అనే పేరుతో పాలకమండలి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. అధికారులు, సిబ్బంది, పాలకమండలి సభ్యులు అనధికార వ్యక్తుల ఆదేశాలను పాటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డులో ఇకపై అనధికార పెత్తనం, కుటుంబ పాలనకు అవకాశం ఉండదని, చట్టబద్ధమైన పరిపాలన మాత్రమే కొనసాగుతుందని తెలిపారు. రైతులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల ప్రయోజనాల పరిరక్షణకే తమ ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. లైసెన్స్ రెన్యువల్‌లు, కొత్త లైసెన్స్‌ల మంజూరులో అవకతవకలు జరిగాయనే ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని, పూర్తి విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత ప్రతిపాదనలను పెండింగ్‌లో ఉంచినట్లు వెల్లడించారు. అవినీతికి తావిచ్చే నిర్ణయాలకు తాము మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశారు. అధికార హోదా లేని వ్యక్తులు మార్కెట్ యార్డు పరిపాలనలో జోక్యం చేసుకోవడం వెంటనే నిలిపివేయాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కేందోలె రత్నాభాయి, రామకృష్ణ, శ్రీనివాస ఆచారి, కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మహదేవ్, కార్యవర్గ సభ్యుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ సమీక్షా సమావేశం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



**ఆంధ్రనాడు – ఆదోని, జులై 14:** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలోని సచివాలయ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అధ్యక్షతన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఆర్‌వో రాణి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వారీగా తొలగించిన ఓట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత నెల రోజులుగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠా త్మకంగా నిర్వహించి, వివిధ పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఓటరు జాబితా తయారీలో కృషి చేసిన సచివాలయ అడ్మిన్ నాగబాబు, సిబ్బంది హరిప్రసాద్, అపర్ణ, శ్రీరాములు, సూపర్‌వైజర్ నిఖిల్‌లను అభినందించారు. వారి సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి నగర్ టీడీపీ ఇన్‌చార్జి మహమ్మద్, బీజేపీ నాయకులు వెల్లాల మధుసూధన శర్మ, పరుశురాం, రఫీక్, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# పొలం బాట పట్టిన ఎమ్మెల్యే..

## - రైతు భరోసాకు పంట బీమాపై ప్రత్యేక దృష్టి



**ఆంధ్రనాడు–ఆదోని, జులై 14:** ఆదోని మండలం ఆరెకల్ గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాలను ఎమ్మెల్యే డా. పీవీ పార్థసారథి మంగళవారం సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి రైతు ప్రధానమంత్రి పంట బీమా పథకం కింద తప్పనిసరిగా పంట బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటలకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున పంట బీమా రైతులకు ఆర్థిక రక్షణ కల్పిస్తుందని తెలిపారు. పంట బీమా నమోదుకు ఈరోజు, రేపే చివరి గడువు ఉండటంతో రైతుల ప్రయోజనాల దృష్ట్యా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సంబంధిత బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంట బీమా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి రైతు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి రైతు పంట బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి ఆర్థిక భద్రత పొందాలని పిలుపునిచ్చారు.

# ఎస్టీ హోదా సాధనకు వాల్మీకి బోయల చైతన్య సదస్సు

**ఆంధ్రనాడు – మంత్రాలయం, జులై 14 :** వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కల్పించాలనే డిమాండ్ సాధన కోసం ఈ నెల 26న కోసిగిలో నిర్వహించనున్న వాల్మీకి బోయల చైతన్య సదస్సును రాజకీయా లకు అతీతంగా విజయవంతం చేయాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వాల్మీకి బి. లక్ష్మన్న పిలుపునిచ్చారు. మంగళవారం మంత్రాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కోసం నాలుగు దశాబ్దాలుగా ఉద్యమాలు, చైతన్య సదస్సులు, సింహగర్జనలు, నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆ ఉద్యమాల ఫలితంగానే 2014--2019 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్టీ బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. ప్రస్తుతం ఆ బిల్లు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఇటీవల మాధవరం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి ఎస్టీ బిల్లు అంశంపై చర్చించినట్లు తెలిపారు. బిల్లును కేంద్ర స్థాయిలో ఫాలోఅప్ చేసి వాల్మీకి బోయలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం రాష్ట్ర నాయకుడు మాజీ జెడ్పీటీసీ రామ్ భీమ నాయుడు, డివిజన్ నాయకులు గణేకల్లు పరమేష్, వగరూరు వెంకటరాముడు, ఎమ్మిగనూరు బీటీ లక్ష్మన్న తదితరులతో సమావేశమై ఈ నెల 26న కోసిగిలో వాల్మీకి బోయల చైతన్య సదస్సు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వాల్మీకి బోయల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా తమ బాధ్యతగా భావించి చైతన్య సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని లక్ష్మన్న కోరారు. “పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప” అనే నినాదంతో వాల్మీకి బోయ సమాజం ఐక్యంగా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



ANDHRANADU
TELUGU DAILY

బుధవారం
15.07.2026

తిరుపతి – చిత్తూరు
అన్నమయ్య– అనంతపురం
ఆంధ్రనాడు

## ఈశా గ్రామోత్సవం--2026 పోస్టర్‌ను

# ఆవిష్కరించిన శాప్ ఛైర్మన్ రవి నాయుడు



**ఆంధ్రనాడు- తిరుపతి, జూలై 14:** తిరుపతిలోని శాప్ ఛైర్మన్ రవి నాయుడు కార్యాలయంలో మంగళవారం ఈశా గ్రామోత్సవం సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, ఈశా గ్రామోత్సవం--2026 పోస్టర్‌ను రవి నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం నిర్వహణ, పోటీల వివరాలను ఆయనకు వివరించారు. అనంతరం రవి నాయుడు మాట్లాడుతూ, గ్రామీణ భారత దేశంలో క్రీడా స్ఫూర్తి, ఐక్యత, ఆరోగ్య కరమైన పోటీ భావనను పెంపొందించేందుకు ఈశా గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, యువత మరియు మహిళలను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈశా గ్రామోత్సవం--2026 దేశంలోని అతిపెద్ద గ్రామీణ క్రీడా ఉత్సవాలలో ఒకటిగా నిలుస్తోందని, 18వ సారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 10 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 40,000కు పైగా గ్రామాల నుంచి 80,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొననున్నార ని తెలిపారు. ఖేలో ఇండియా గుర్తింపు పొందిన ఈ టోర్నమెంట్‌లో 7,000కు పైగా జట్లు, సుమారు 15,000 మంది మహిళా క్రీడాకారులు పాల్గొంటారని అంచనా వేస్తున్న ట్లు తెలియజేశారు. విజేత జట్లకు రూ.5 లక్షల వరకు నగదు బహుమతులు అందించనున్నారని, టోర్న మెంట్ వివిధ దశల్లో మొత్తం రూ.1 కోటి నగదు బహుమతులు ప్రదానం చేయనున్నారని తెలిపారు. ప్రతి జట్టులోని ఆటగాళ్లందరూ ఒకే గ్రామానికి చెందినవారై ఉండటం ఈశా గ్రామోత్సవం ప్రత్యేకత అని, ఇది ప్రొఫెషనల్ క్రీడాకారుల కోసం కాకుండా గ్రామీణ ప్రజల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమమని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో జూలై 26న జిల్లా స్థాయి పోటీలు, ఆగస్టు 16న రాష్ట్ర స్థాయి పోటీలు ఎస్వీ క్యాంపస్ స్కూల్, బాలాజీ కాలనీ, తిరుపతిలో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శాప్, యువజన సంక్షేమ శాఖల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌కు ఇప్పటికే 40కు పైగా వాలీబాల్ జట్లు, 12కు పైగా త్రోబాల్ జట్లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈశా గ్రామోత్సవం--2026లో అర్హులైన గ్రామీణ క్రీడాకారులు ఉచితంగా పాల్గొనవచ్చని, ఆసక్తి గల వారు అంస్త్రు.ఎశీ/స్త్రతీఖుఎశేయిఖుఖుఎ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రవి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప ఎండీ డా. సోమేశ్వర్ , ప్రభుత్వ జెడ్పీహెచ్‌ఎస్ హిందీ పండిట్ ఆర్. మల్లీశ్వరి , ఈశా గ్రామోత్సవం తిరుపతి కోఆర్డినేటర్ సాయికృష్ణ సూర్యదేవర , గ్రామోత్సవ వాలంటీర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# గ్యారంపల్లి ప్రభుత్వ పాఠశాలలో డొనేషన్ల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించిన ఎన్.ఎస్.యు.ఐ
- ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు వెల్లడించిన డిఇఓ సుబ్రహ్మణ్యం
- విద్యార్థుల నుంచి వసూలు చేసిన డొనేషన్ల వివరాలను బహిర్గతం చేయాలి
- ఎన్.ఎస్.యు.ఐ నేత మద్దెల అమృత్ తేజ డిమాండ్



**ఆంధ్రనాడు – పీలేరు, జూలై 14:** అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలం గ్యారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొనేషన్ల పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరుతూ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ మదనపల్లిలోని జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) సుబ్రహ్మణ్యంకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాంటి ప్రభుత్వ పాఠశాలల్లో టీసీలు ఇచ్చే సమయంలో డొనేషన్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రావడం అత్యంత ఆందోళనక రమన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ విడుదల చేసిన వివరణలో విద్యార్థి ఆర్థిక పరిస్థితి బాగోలేక పదవ తరగతి పరీక్ష ఫీజును ప్రధానో పాధ్యాయురాలే చెల్లించారని పేర్కొనడం, మరోవైపు అదే విద్యార్థిని పాఠశాల అభివృద్ధి పేరుతో డొనేషన్ ఇవ్వాలని అడిగారనే ఆరోపణలు రావడం అనేక సందేహాలకు తావిస్తోం దన్నారు. ఈ అంశంపై నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాల్లో విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల నుంచి ఎంత మొత్తం డొనేషన్లు సేకరించారు, అధికారిక రసీదులు జారీ చేశారా, ఆ నిధులను ఏ బ్యాంకు ఖాతాలో జమ చేశారు, ఏ పనులకు ఖర్చు చేశారు, ప్రస్తుతం ఎంత మొత్తం నిల్వ ఉందనే అంశాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించి పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. అలాగే ఫిర్యాదు చేసిన మైనర్ విద్యార్థిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని, విద్యార్థి గౌరవాన్ని కాపాడే విధంగా జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం గారు, ఈ వ్యవహారంపై ఇప్పటికే సంబంధిత ప్రధానోపా ధ్యాయురాలికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను కూడా విచారణలో పరిగణనలోకి తీసుకుని, నిబంధనల మేరకు సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అమృత్ తేజ తెలిపారు.

# వర్షాభావం నేపథ్యంలో రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలి : వైకుంఠం జ్యోతి



**ఆంధ్రనాడు –ఆలూరు, జూలై 14:** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, ఇలాంటి క్లిష్ట సమయంలో రైతులు తమ పంటలను ఆర్థిక నష్టాల నుంచి కాపాడుకునేందుకు తప్పనిసరిగా పంటల బీమా (క్రాప్ ఇన్సూరెన్స్) ప్రీమియం చెల్లించాలని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం, అనావృష్టి వంటి పరిస్థితుల వల్ల పంటలకు నష్టం సంభవించినప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేది పంటల బీమా మాత్రమేనని ఆమె పేర్కొన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువులోగా ప్రీమియం చెల్లించి తమ పంటలకు రక్షణ కల్పించుకోవాలని సూచించారు. పంటల వారీగా ప్రీమియం వివరాలు ఇలా ఉన్నాయని తెలిపారు. కాటన్ (పత్తి) ఎకరాకు రూ.2,000, గ్రౌండ్‌నట్ (వేరుశెనగ) ఎకరాకు రూ.500, ఉల్లి ఎకరాకు రూ.90, రెడ్ చిల్లీ (ఎండు మిర్చి) ఎకరాకు రూ.140, కందులు ఎకరాకు రూ.44 మాత్రమే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల బీమా పథకాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే ప్రీమియం చెల్లించి తమ పంటలకు రక్షణ కల్పించుకోవాలని వైకుంఠం జ్యోతి కోరారు.

# రాష్ట్ర మహిళా చెస్ ఛాంపియన్‌గా గీతం విద్యార్థిని త్రిపురాంబిక



**ఆంధ్రనాడు- తిరుపతి (విద్య, వైద్యం), జూలై 14 :** తిరుపతికి చెందిన గీతం పాఠశాల విద్యార్థిని టి. త్రిపురాంబిక రాష్ట్ర మహిళా చెస్ ఛాంపియన్‌షిప్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచింది. ఇటీవల రాజమండ్రి సమీపంలోని నిడదవోలులోని శ్రీ పచ్చిపులుసు వీరాజు కావమ్మ ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నిర్వహించిన ఏపీ మహిళా చెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో త్రిపురాంబిక మొత్తం 7 రౌండ్లలో 6 పాయింట్లు సాధించి ప్రతిష్టాత్మక రాష్ట్ర మహిళా చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ ఘన విజయం గీతం పాఠశాలకే కాకుండా తిరుపతి నగరానికి ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చింది. ఈ సందర్భంగా గీతం విద్యాసంస్థల కరస్పాండెంట్ డా. తమ్మినేని వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ పాలుగడుగు విజయ త్రిపురాంబికను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె కృషి, పట్టుదల, అంకితభావం అందరు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఆ విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర మృతి



**ఆంధ్రనాడు – పుంగనూరు, జూలై 14:** పుంగనూరు మండలం టోల్ ప్లాజా సమీపంలో గల కనుమ గంగమ్మ దేవాలయం మలుపు వద్ద సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర 32 మృతి చెందడం జరిగింది.

ఈ ఘటన వివరాలను మంగళవారం పుంగనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో మాట్లాడుతూ ఎక్సైజ్ కానిస్టేబుల్ దేవేంద్ర రోడ్డు ప్రమాదంలో ప్రమాదంలో మృతి చెందడం జరిగిందని ఈ విషయంపై దేవేంద్ర కుటుంబీకులు ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించగా సోమవారం మదనపల్లెలో భూ వివా దానికి సంబంధించి కొంతమందిపై కేసు నమోదు చేసి, రాత్రి 10 గంటల ప్రాంతంలో మదనపల్లి నుంచి ఎఫ్ఐఆర్‌తో చిత్తూరుకు బయలుదేరారని తెలిపారు. రాత్రి 12 గంటల సమయంలో పుంగనూరు మండలం కొండ సముద్రం సమీపంలో గల కనుమ గంగమ్మ దేవాలయం మలుపు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు సీఐ సుబ్బరాయుడు వెల్లడించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, భూ వివాదం కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. పోస్టుమార్టం నివేదికతో పాటు విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని పుంగనూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు తెలిపారు

# పీలేరులో ఘోర రోడ్డు ప్రమాదం..

## - బస్సు కిందపడి యువతి మృతి



**ఆంధ్రనాడు –పీలేరు, జూలై 14:** పీలేరు పట్టణంలోని పాత బస్టాండ్ మలుపు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 ఏళ్ల యువతి మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం, పీలేరు పట్టణానికి చెందిన ముక్తియార్ అహ్మద్ కుమార్తె హసిన్ తాజ్ (19) ద్విచక్ర వాహనంపై పాత బస్టాండ్ నుంచి పీలేరు--సదుం రహదారిపై ఎడమ వైపున ప్రయాణిస్తుండగా, అదే సమయంలో కదులుతున్న ఆర్టీసీ బస్సు సమీపంలో ఆమె బైక్ అదుపు తప్పి కిందపడింది. దీంతో యువతి బస్సు ఎడమవైపు ముందు టైరు కిందకు వెళ్లిపోవడంతో బస్సు కొంతదూరం ఈడ్చుకెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే డ్రైవర్‌కు కేకలు వేయడంతో బస్సును ఆపేశారు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న హసిన్ తాజ్‌ను స్థానికులు హుటాహుటిన ఆటోలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. యువతి అకాల మృతితో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనతో పీలేరు పట్టణంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. పీలేరు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్యూల్లో నడుస్తున్న పాఠశాలలపై అదే విధంగా అనేక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై నూతన ఎంఈఓ దృష్టి సారించాలని కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా, ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలన పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు.

# అమ్మవారి సేవలో ఏపీ విప్



**ఆంధ్రనాడు –తిరుచానూరు, జులై 14 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్ చలపతి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## - వాహనాలకు రేడియేషన్ స్టిక్కర్ల ఏర్పాటు



**ఆంధ్రనాడు –కురబలకోట, జూలై 14:** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యమని ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు తెలిపారు. కురబలకోట మండలంలోని అంగల్లు బైపాస్ రోడ్డుపై మంగళవారం రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా వాహనాలకు రేడియేషన్ (రిఫ్లెక్టివ్) స్టిక్కర్లను అతికించారు. రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలు తగ్గేందుకు ఈ చర్యలు ఉపయోగపడతాయని ఎస్ఐ వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. కార్యక్రమంలో ముదివేడు పోలీసు సిబ్బంది వెంకటేష్, నాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె అభివృద్ధిపై బీజేపీ కేంద్ర కార్యాలయంలో చర్చ



**ఆంధ్రనాడు–కురబలకోట,జూలై 14:** తంబళ్లపల్లె నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై బీజేపీ నాయకుడు అష్రఫ్ (ఏవీ గ్రూప్స్) సోమవారం న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో బీజేపీ మైనారిటీ మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ, జాతీయ ఉపాధ్యక్షుడు అక్రమ్‌లను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పన, వైద్య సేవల విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అభివృద్ధి అవసరాలపై ఆయన వివరించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కేంద్ర స్థాయిలో సహకారం అందించాలని కోరారు.అలాగే పేద, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాల భూములకు సంబంధించిన అక్రమాల ఆరోపణలపై ఆందోళన వ్యక్తం చేసిన అష్రఫ్.. సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ చేపట్టి పేదల భూములు, చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. భూ పరిపాలనలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ భూములతో పాటు అర్హులైన భూ యజమానుల ప్రయోజనాలను కాపాడేలా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ, జిల్లా కలెక్టర్‌ను కోరారు. అష్రఫ్ వినతిపై సానుకూలంగా స్పందించిన జమాల్ సిద్ధిఖీ, అక్రమ్.. సంబంధిత అధికారుల దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి తగిన చర్యలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం తన కృషి కొనసాగుతుందని అష్రఫ్ పేర్కొన్నారు.

# నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**- రూ.14 లక్షలతో తాగునీటి బోరు,పైపులైన్లు ఏర్పాటు**

**- దుబ్బిగానిపల్లిలో బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**





**ఆంధ్రనాడు –మదనపల్లి –జూలై 14:** రాయలసీమలో వర్షాభావ పరిస్థితులతో తీవ్ర నీటి కొరత ఏర్పడడం అందరికీ తెలిసిందే.అయితే మదనపల్లి నియోజకవర్గంలో తాగునీటికి కొరత ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.మంగళవారం మదనపల్లి గ్రామీణ మండలం,దుబ్బిగానిపల్లి పంచాయతీ, రెడ్డివారి పల్లి గ్రామంలో 14 లక్షల రూపాయలతో బోర్ డ్రిల్లింగ్, మోటారు, పైపులైను ఏర్పాటు చేసి నేడు ప్రజలకు మంచినీరు అందించే కార్యక్రమానికి పూజలు నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని,ముఖ్యంగా తాగునీటి సమస్యను తీర్చడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చల్లా నరసింహులు, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,ఎస్.ఆర్ షంషీర్,రెడ్డి రామ్ ప్రసాద్, రాజగోపాల్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు ఒంటిమిట్ట, ప్రసాద్ నాయుడు, నవీన్ చౌదరి, జెసిబి వేణు, జయచంద్ర, ఎంపీడీవో తాజ్ మస్రూర్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నర్రా మోహన్ జన్మదిన వేడుకలు

**ఆంధ్రనాడు– పలమనేరు, జూలై 14 :** తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, సీనియర్ నాయకుడు నర్రా మోహన్ జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, అభిమానుల, శ్రీనగర్ కాలనీ యూత్ సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు నర్రా మోహన్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో 16వ వార్డు అధ్యక్షులు డిష్ రమేష్, యూనిట్ ఇంచార్జ్ సురేష్, సుదర్శన్, బాలాజీ, గణేష్, రాజశేఖర్, ప్రసాద్, యస్వంత్, నాని, మౌలా, ఆరిఫ్, శేషు, అనిల్, వరుణ్, మహేష్, మనోజ్ తదితరులు పాల్గొని నర్రా మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థి హక్కుల పోరాటానికి సరికొత్త వేదిక

**- శాప్ చైర్మన్ రవి నాయుడు**

**- ఘనంగా ఆంధ్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆవిష్కరణ**



**ఆంధ్రనాడు– తిరుపతి (విద్య, వైద్యం), జులై 14 :** రాష్ట్రంలోని విద్యార్థి లోకాన్ని ఒకే తాటిపైకి తెచ్చి, వారి సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా సరికొత్త విద్యార్థి సంఘం రంగంలోకి దిగింది. మంగళవారం తిరుపతిలోని కచ్చాపి ఆడిటోరియంలో 'ఆంధ్ర స్టూడెంట్స్ ఫెడరేషన్' ( ఏఎస్ఎఫ్ ) ఆవిర్భావ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధికారిక లోగోను ఆవిష్కరించగా, వ్యవస్థాపక అధ్యక్షుడిగా హేమాద్రి యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి శాప్స్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, పులిగోరు మురళీకృష్ణా రెడ్డి, తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళీ కృష్ణ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపీచంద్ తదితర ప్రముఖులు హాజరై నూతన సంఘానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుత విద్యావ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజుల పెంపు, హాస్టల్ వసతుల లేమి, స్కాలర్‌షిప్‌ల ఆలస్యం, మౌలిక సదుపాయాల కొరత వంటి అనేక జ్వలంత సమస్యలపై తాము రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కేవలం విద్యా సమస్యలకే పరిమితం కాకుండా నిరుద్యోగం, పోటీ పరీక్షల నిర్వహణ లోపాలు, క్యాంపస్ నియామకాల సాధన వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ విద్యార్థి ఉద్యమం ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయదని, పూర్తిగా రాజకీయాలకు అతీతంగా, కేవలం విద్యార్థుల సంక్షేమమే పరమావధిగా సాగుతుందని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో బలమైన కమిటీలను నిర్మించి, విస్తృత సభ్యత్వ నమోదు చేపడతామని ప్రకటించారు.కార్యక్రమానికి విచ్చేసిన శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యార్థులందరినీ ఏకం చేసే ఒక బలమైన నిష్పాక్షిక వేదిక లోటును భర్తీ చేయడానికే ఏఎస్ఎఫ్ ఆవిర్భవించిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, కుల, మత, ప్రాంతీయ భావాలకు తావివ్వకుండా సమాజ శ్రేయస్సు కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల నుంచి వచ్చే ఎలాంటి నిర్మాణాత్మక సూచనలనైనా, సమస్యలనైనా శాంతియుత మార్గంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తాము వారధిగా నిలిచి పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ నూతన సంఘం ఆవిష్కరణ సభలో ఏఎస్ఎఫ్ ప్రతినిధులు గార్లపాటి శ్రీధర్, కరుణాకర్ సహా వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన విద్యార్థి నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకే అకాడమీ నుంచి 239 మంది అగ్నివీర్‌లు ఎంపిక

**- ఎస్వీ డిఫెన్స్ అకాడమీ సరికొత్త రికార్డు**



**ఆంధ్రనాడు– తిరుపతి(విద్య,వైద్యం), జూలై 14 :** గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ (ఏఆర్వో) తాజాగా విడుదల చేసిన అగ్నివీర్ నియామక ఫలితాల్లో స్థానిక ఎస్వీ డిఫెన్స్ అకాడమీ సరికొత్త రికార్డు సృష్టించింది. ఒకే విద్యాసంస్థకు చెందిన 239 మంది విద్యార్థులు ఒకేసారి అగ్నివీర్‌లుగా ఎంపికై ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్వీ డిఫెన్స్ అకాడమీ, బీఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, సంస్థ డైరెక్టర్లు బి. శ్రీకర్ రెడ్డి, బి. సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే సంస్థ నుంచి ఇంతపెద్ద సంఖ్యలో అగ్నివీర్ నియామకాల్లో ఎంపిక కావడం సంస్థకు ఎనలేని గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం విద్యార్థుల కఠోర శ్రమతో పాటు వారిని నమ్మి అకాడమీకి పంపించిన తల్లిదండ్రులు, అధ్యాపకులు, పీటీ స్టాఫ్, డ్రిల్ ఇన్‌స్పెక్టర్లు, అడ్మిన్ సిబ్బంది అందరి సమిష్టి కృషి ఫలితమేనని వారు కొనియాడారు.గత 23 సంవత్సరాలుగా ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ద్వారా సుమారు 7 వేల మంది యువతకు సైనిక రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని సంస్థ నిర్వాహకులు వివరించారు. ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు క్రమశిక్షణతో కఠిన శిక్షణ ఇవ్వడం, విద్యార్థులు ఎండ, వాన, చలిని సైతం లెక్కచేయకుండా శ్రమించడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ముఖ్యంగా రైతు కుటుంబాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులే అత్యధికంగా ఈ ఉద్యోగాలు సాధించడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. డిఫెన్స్ ఉద్యోగాలపై ఉన్న అపోహలను పక్కనపెట్టి, తమ పిల్లలను దేశ సేవ కోసం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.త్వరలో విడుదలయ్యే ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ తదితర నియామక ఫలితాల్లో కూడా మరో 39 మంది విద్యార్థులు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయని వారు వెల్లడించారు. సామాజిక బాధ్యతగా అనాథ విద్యార్థులకు ఉచిత వసతిగృహంతో పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నామని, ప్రస్తుతం కూడా పలువురు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. అలాగే తమ అకాడమీలో చదవని బయటి యువతకు సైతం అవసరమైతే ఉచిత ఫిజికల్ ట్రైనింగ్, కెరీర్ మార్గదర్శకత్వం అందించేందుకు సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని శేషారెడ్డి, డైరెక్టర్లు శ్రీకర్ రెడ్డి, సందీప్ రెడ్డి ప్రకటించారు.

# యదార్థ సంఘటనలతో చంద్రప్పన్ చిత్రం రూపకల్పన

**- ఈనెల 24న ఏపీ,తెలంగాణలో సినిమా విడుదల- ప్రేక్షకులు సినిమాను ఆదరించాలి**

**- చిత్ర దర్శకులు,నిర్మాత డాక్టర్ పి.యష్మాన్ పిలుపు**



**ఆంధ్రనాడు –మదనపల్లి, జులై 14:** ఎలిగెంట్ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో తెరకెక్కిన చంద్రప్పన్ (రామసముద్రం వాసి) చలనచిత్రం ఈ నెల 24వ తేది ఆంధ్రప్రదేశ్,తెలంగాణ వ్యాప్తంగా వంద థియేటర్లలో విడుదల చేయడం జరుగుతోందని సినిమా కథ,స్క్రీన్ ప్లే,డైలాగ్స్, సాహిత్యం, దర్శకులు డా.పి.యష్మాన్ (డాక్టర్ సులేమాన్) తెలిపారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవిక అంశాల ఆధారంగా ఈ సినిమా నడుస్తుందని, మదనపల్లెకు ఈ సినిమాకు చాలా అనుబంధం ఉందని,ఈ సినిమాను మదనపల్లె ప్రజలకు అంకితమిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ సినిమాకు సంగీతం మహావీర్,ఎడిటింగ్ ఒమస్తా స్టూడియోస్ అందించారని వివరించారు.ఈ సినిమాలో ఆరు పాటలు, రెండు ఫైట్లు ఉండడంతో పాటు,చిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటీనటులు చాలా మంది ఇందులో నటించారని వివరించారు.అంతేకాకుండా 320 మంది మదనపల్లికి చెందిన స్థానిక నటీనటులకు చంద్రప్పన్ సినిమాలో అవకాశం ఇచ్చి వెండితెరకు పరిచయం చేస్తున్నామన్నారు.మదనపల్లి మరియు పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరుపు కోవడం జరిగిందని, లోకల్ ఆర్టిస్టుల ప్రతిభకు ఈ సినిమా అద్దం పడుతుందన్నారు. ప్రజలు, సినిమా అభిమానులు, ప్రేక్షకులు థియేటర్లకు వచ్చి చంద్రప్పన్ సినిమాను వీక్షించి ఆదరించాలని కోరారు.సినిమా రంగంలో తొలిసారి తానే స్వీయ దర్శకత్వంలో తీసిన చంద్రప్పన్ సినిమాకు కథ, స్క్రీన్ ప్లే,డైలాగ్స్, సాహిత్యం తానే అందించానని చెప్పారు. ప్రముఖ గాయని, గాయకులచే సినిమాలో ఆరు పాటలు పాడించడం జరిగిందని,స్టంట్ మాస్టర్లు బాబు, విక్రంల ఆధ్వర్యంలో ఫైట్స్ చిత్రీకరించామన్నారు. సినిమాలో కథనాయికిగా సోనాలి నటించారని,చాలామంది సీనియర్ ఆర్టిస్టులు ఈ సినిమాలో కనిపిస్తారన్నారు. మదనపల్లి నుంచి పూర్తిస్థాయిలో ఒక మంచి సినిమాను వెండితెర మీద విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.ఈ సినిమా తర్వాత కూడా మరిన్ని సినిమాలను తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. భవిష్యత్తులో తీయబోవు చిత్రాలలో కూడా స్థానిక నటీనటులకు అవకాశం కల్పిస్తామన్నారు. ˊంద్రప్పన్ సినిమాకు సంబంధించి మధురలో ఆడియో, టీజర్లు విడుదలయ్యాయని, అమెజాన్ ప్రైమ్ ఓటిటిలోను ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. కావున ప్రజలు ప్రేక్షకులు ఈ సినిమాను వెండి తెరపై థియేటర్లకు వచ్చి చూసి ఆదరించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వైద్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ మొదటి చిత్రం చంద్రప్పన్ స్వీయ దర్శకత్వం వహించడంతోపాటు తాను నటించిన సినిమాను ఆదరించి మరిన్ని చిత్రాలు తీయడానికి అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో నటులు దినకర్, పణికర్ రెడ్డి, రషీద్, నవీన్, శివ, సంతోష్ శెట్టితోపాటు పలువురు పాల్గొన్నారు.

# టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో పలు నిర్ణయాలు

**-టీటీడీ ట్రస్టులు, పథకాల దాతల ప్రివిలేజెస్‌లో మార్పులు**
**- ఎస్ఎస్‌డి భక్తులకు నూతన షెడ్లు, క్యూలైన్లు**
**- రూ.17.84 కోట్లతో ఒంటిమిట్టలో 100 గదుల నిర్మాణం**
**- వేద పారాయణ స్కీం ద్వారా 791 మందిని సంభావన వేద పండితులుగా నియామకం: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**



**ఆంధ్రనాడు – తిరుమల, జూలై 14:** టీటీడీలోని వివిధ ట్రస్టులు, స్కీమ్‌లకు విరాళాలు అందించే దాతలకు కల్పిస్తున్న ప్రివిలేజెస్‌లో పలు మార్పులు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ బోర్డు సమావేశం జరిగింది. అనంతరం టీటీడీ చైర్మన్, ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ, విరాళాల నిర్వహణలో మరింత పారదర్శకత, ఏకరీతి (యూనిఫార్మిటీ) తీసుకురావడానికి టీటీడీకి చెందిన అన్ని ట్రస్టులు, పథకాలకు విరాళా లు అందించే దాతలకు కల్పించే ప్రివిలేజెస్‌లో పలు మార్పులు చేపట్టామన్నారు. ఈ కొత్త నిబంధనలు మంగళవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు. అయితే, ఇప్పటికే వివిధ ట్రస్టులు, పథకాల కు విరాళాలు అందించిన దాతలకు ప్రస్తు తం అమలులో ఉన్న ప్రివిలేజెస్ యథావిధి గా కొనసాగుతాయని చెప్పారు.

**బోర్డు సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలు**

- రూ.6.31 కోట్లతో తిరుమలలో సాఊణ టోకెన్లు కలిగిన భక్తులు వేచి ఉండేందుకు ఆళ్వార్ ట్యాంక్ సమీపంలో శాశ్వత షెల్టర్లు, క్యూలైన్లు, మరుగుదొడ్లు నిర్మించేందుకు టెండర్లు ఆమోదం.
- తిరుమలలోని కుమారధార, పసుపుధార డ్యామ్‌లు మరింత పటిష్టంగా ఉండేందుకు డబుల్ లేన్ వంతెన నిర్మాణానికి రూ.2.77 కోట్లు మంజూరుకు ఆమోదం.
- తిరుమలలో గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి చేయడంలో భాగంగా జీఎంసి సమీపంలో 800 కిలోవాట్ల విండ్ టర్బైన్ జనరేటర్‌ను విష్ విండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారిచే విరాళం గా ఏర్పాటు చేసి, టీటీడీకి 25 సంవత్సరా ల పాటు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు ఆమోదం.
- తిరుమల ఎస్వీ మ్యూజియంలో 12 ఏళ్లు పైబడిన సందర్శకులకు రూ.50 గా ( జీఎస్టీ తో కలిపి) ప్రవేశ రుసుము నిర్ణయించడ మైనది. తదుపరి మ్యూజియం నిర్వహణ బాధ్యతలను టాటా సంస్థ ద్వారా నిర్వహించేందుకు గాను ఆ సంస్థను కోరాలని నిర్ణయం.
- తిరుమల కాకులమానుతిప్ప సమీపంలోని 25 ఏళ్లకు పైబడిన పాత ఘన వ్యర్థాలను బయో-రిమీడియేషన్, బయో-మైనింగ్ ద్వారా శాస్త్రీయంగా శుద్ధి చేయడానికి రూ.5 కోట్లు మంజూరుకు ఆమోదం.
- భక్తుల భద్రత దృష్ట్యా తిరుమల, తిరుపతిలోని టీటీడీ ఆలయాలు, విశ్రాంతి భవనాల్లో అగ్నిమాపక వ్యవస్థల సమగ్ర నిర్వహణ కోసం రూ.2.35 కోట్లతో నిర్వహణ పనులను నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయం.
- తిరుమలలోని టీ బి సి, ఏ టీ సి విశ్రాంతి భవనాల వద్ద ఉన్న 12 పాత భవనాలను తొలగించి, వాటి స్థానంలో దాతల సహకారంతో నూతన భవనాలు నిర్మించేందుకు నిర్ణయం.
- 2027వ సంవత్సరానికి సంబంధించి శ్రీవారి క్యాలెండర్లు, డైరీలు ముద్రించేందుకు టీటీడీ బోర్డు నిర్ణయించింది. ఇందులో డైరీలు 10 లక్షలు, 12 పేజీల క్యాలెండర్లు 13.50 లక్షలు, 6 పేజీల క్యాలెండర్లు 75 వేలు ముద్రించేందుకు ఆమోదం.
- తిరుమల ఆక్టోపస్ బేస్ క్యాంప్‌లో అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు, ఎఫ్ ఎం ఎస్ సేవలకు రూ.2.91 కోట్లు మంజూరు.
- ఒంటిమిట్ట శ్రీ సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామివారి మూలవర్లకు బంగారు కవచాల తయారీకి టీటీడీ ట్రెజరీలోని వెయ్యి గ్రాముల బంగారాన్ని వినియోగించుకునేందుకు ఆమోదం.
- రూ.17.84 కోట్లతో ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం వద్ద యాత్రికుల సౌకర్యార్థం 100 గదులతో విశ్రాంతి గృహం నిర్మాణానికి టెండర్లు ఆమోదం.
- ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం ఈశాన్య మాడవీధి విస్తరణ, యాత్రికుల సౌకర్యాల అభివృద్ధి కోసం 6,103 చదరపు అడుగుల భూమి సేకరణ నిమిత్తం జిల్లా యంత్రాంగానికి రూ.2.11 కోట్ల చెల్లింపునకు టీటీడీ బోర్డు ఆమోదం.
- తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి ఆలయంలో ముఖ మండపంపై "సాలహారం" నిర్మాణం, మిగిలిన ప్రాకార గోడ నిర్మాణానికి రూ.2.50 కోట్లతో టెండర్ కు ఆమోదం.
- టీటీడీ లాంటి ధార్మిక సంస్థలో ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, ఆథర్వణ వేదాలను నిరంతరాయంగా పారాయణం జరిగేలా చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలలో కూడా నిత్య పారాయణం, లోక కల్యాణం జరిగేలా వేద పారాయణ స్కీం ద్వారా 791 మందిని సంభావన వేద పండితులుగా నియమించేందుకు నిర్ణయం.
- హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల తదితర విభాగాల్లో సేవలందిస్తున్న కళాకారుల పారితోషికాన్ని ఆయా కళాకారుల నైపుణ్యాన్ని బట్టి పెంచేందుకు ఆమోదం.
- టీటీడీ క్యాంటీన్ల విభాగంలో ఉన్న 65 సర్వర్ల పోస్టులను క్యాటరింగ్ సూపర్‌వైజర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయం. ఈ సమావేశంలో పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో డా.ఎ.శరత్, సివిఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.50 లక్షలు విరాళం



**ఆంధ్రనాడు–తిరుమల, జూలై 14 :** చెందిన బృందా న్యూరో సెంటర్ మంగళ వారం ఉదయం టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10,00,116, శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,00,116, బర్డ్ ట్రస్టుకు రూ.10,00,116 విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ అధినేతలు డాక్టర్ హనుమ శ్రీనివాస రెడ్డి, సిద్ధార్థ లు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీలను అందజేశారు.

## టీటీడీకి రూ.60.61 లక్షలు విరాళం



**ఆంధ్రనాడు తిరుమల జూలై 14 :** టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం రూ.60.61 లక్షలు విరాళంగా అందింది. ఈ మేరకు వైజాగ్ కు చెందిన ఎస్ఎస్ఎన్ఆర్ ప్రోజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.10.50 లక్షలు, విశ్వ సి.వి.చెరుకూరి అనే భక్తుడు రూ.10 లక్షలు, శ్రీ వంత ఇన్ ఫ్రా కాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.10 లక్షలు, వెర్టెక్స్ కౌంటీ ఎల్ఎల్పీ సంస్థ రూ.10 లక్షలు, హైదరాబాద్ కు చెందిన శ్రీ సాయిలీల ఎలక్ట్రికల్ ప్రోజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.10 లక్షలు, అమరావతిలోని తుళ్లూరుకు చెందిన జొన్నలగడ్డ కిరణ్ కుమార్ రూ.10,11,116 విరాళంగా అందించారు.



## నేడు జరిగే ఎస్టీ కమిషన్ పర్యటనను జయప్రదం చేయండి

**- ఎరుకుల సంఘం అధ్యక్షుడు మర్రి బాబు**



**ఆంధ్రనాడు, పుంగనూరు, జూలై 14:** పుంగనూరు మండలంలో రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ వెంకటప్ప బుధవారం పుంగనూరు మండలంలో పర్యటిస్తారని, ఆయన పర్యటనను, ప్రతి ఒక్క ఎరుకుల కులస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఎరుకుల సంఘం అధ్యక్షుడు మర్రిబాబు కోరారు. మంగళవారం స్థానిక జెడ్పి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్టీ నాయకులు రంగనాయకులు, రామకృష్ణ, శేఖర్, విజయ్‌కుమార్, సుబ్రమణ్యం తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కమిషన్ చైర్మన్ ఉదయం 7 గంటలకు పుంగనూరు స్థానిక ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారని ,అక్కడి నుంచి 11 గంటలకు కుమ్మరగుంట గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. అలాగే మండల స్థాయి అధికారులతో జెడ్పి సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, పాతన్న, వన్నూరుస్వామి, ఈశ్వరప్ప, నాగరాజ, సి.సుబ్రమణ్యం,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జిల్లాలో ఆర్బిఎస్కే-2.0 ఆరోగ్య పరీక్షలు

**- 2.35 లక్షల మంది చిన్నారులకు వైద్య పరీక్షలు**
**- డీఎంహెచ్‌వో డా. బాలకృష్ణ నాయక్**



**ఆంధ్రనాడు -తిరుపతి కలెక్టరేట్, జూలై 14 :** తిరుపతి జిల్లాలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బిఎస్కే-2.0) కింద 0-18 సంవత్సరాల చిన్నారులకు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరోగ్య పరీక్షలను త్వరలో ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డిఎంఎస్ఓ) డా.వి. బాలకృష్ణ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్‌ను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆయన ఆవిష్క రించారు. జిల్లాలోని 87,151 మంది అంగన్‌వాడీ చిన్నారులు, 1,48,594 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిపి మొత్తం 2,35,745 మంది చిన్నారులకు ప్రత్యేక వైద్య బృందాల ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ చిన్నారులకు సంవత్సరానికి రెండుసార్లు, పాఠశాల విద్యార్థులకు సంవత్సరానికి ఒక్కసారి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, బాల్య వ్యాధులు, అభివృద్ధి ఆలస్యం తదితర 38 రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన చిన్నారు లను జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డిఇఐసి), ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేసి ఉచిత చికిత్స, పునరావాస సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది సహకరించాలని డిఎంహెచ్వో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రెడ్డి ప్రసాద్, డీఈఐసీ మేనేజర్ డా. ఆర్. గుణశేఖర్, సీహెచ్‌వో రత్నాకర్, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బరాజు, ఎన్‌హెచ్‌ఎం ఏఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని పోస్టర్ విడుదల

**ఆంధ్రనాడు– రేణిగుంట, జూలై 14:** పేద కార్మికులకు ఇన్సివేతనం చెల్లించాలని రేణిగుంట మండలం తారకరామ నగర్ లో మంగళవారం కార్మికులు పోస్టర్లతో నిరసన వ్యక్తం చేశారు. కార్మికుడికి కనీస వేతనం 26000 ప్రభుత్వమే నిర్ణయించాలని కరకంబాడి సిఐటియు శాఖ డిమాండ్ చేశారు. జులై 30, 31 తేది తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్దా సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ కార్మికుడి శ్రమను దోచుకుంటున్నారు. ఇప్పుడు ఉన్నటువంటి అధిక ధరలతో ప్రతిరోజు సస్తూ బతుకుతున్నాం అందుకోసం మా శ్రమకు తగిన జీతం మాకు ఇవ్వాలని అందుకోసం జూలై 30 31వ తేదీ జరుగుతున్న కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులందరూ ఏకమై కార్మికులకు కనీస వేతనం 26 వేల కోసం సిఐటియు చేస్తున్నటువంటి పోరాటానికి కార్మికులందరూ కూడా మద్దతు ఇవ్వాలి కార్మికులందరూ కూడా కలిసికట్టుగా పోరాడాలని సిఐటియు తారక రామా నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్ చేశారు. సిఐటియు రేణిగుంట మండల కన్వీనర్ కంజేరి సేల్వరాజ్ మాట్లాడుతూ జులై 31వ తేదీ 30వ తేదీ తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులందరూ కూడా ఏకమై కనీస వేతనం 26 వేల రూపాయలు కార్మికులకు ఇవ్వాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి ఒక హెచ్చరిక డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దీపా, అరవింద్, మహేష్, హేమనాథ్, రమణమ్మ ఎర్రస్వామి, విమల, గాయిత్రి, గీతాంజలి తదితర కార్మికులు పాల్గొన్నారు.



# ఓటర్ల ప్రత్యేక సవరణ గడువు జూలై 24 వరకు పొడిగింపు

**- జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా, ఏఎస్డి జాబితా విడుదల**
**- రెండు చోట్ల ఓటు నమోదు ఉంటే చట్టపరమైన చర్యలు: కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



ఆంధ్రనాడు –తిరుపతి కలెక్టరేట్, జూలై 14: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ధృవీకరణ (డోర్ టు డోర్) ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం జూలై 24 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సవరించిన షెడ్యూల్ ప్రకారం జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాతో పాటు ఏఎస్డి జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. అనంతరం ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి పరిష్కరించి అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని వివరించారు. జిల్లాలో 17.69 లక్షల మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 14.77 లక్షల ఫారాలు తిరిగి అందాయని తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్ల పేర్లను తొలగించబోమని, వారు ఎన్నికల సంఘం సూచించిన ప్రత్యామ్నాయ ధ్రువీకరణ పత్రాలతో తమ అర్హతను నిరూపించుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఒకే వ్యక్తికి రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉండటం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే ఏఎస్డి జాబితాలో పేరు నమోదైనంత మాత్రాన ఓటు తొలగించరని, అర్హులు సంబంధిత ఎన్నికల నమోదు అధికారికి ఆధారాలతో అభ్యంతరాలు సమర్పించాలని సూచించారు. అదనంగా ఇచ్చిన గడువును ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో తిరుపతి మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ శారదా దేవి, ఈ ఆర్ ఓ లు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట. ఆర్డీఓలు రామ్మోహన్ భానుప్రకాష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, తిరుపతి అర్బన్, రూరల్ తహసీల్దారులు సురేష్ బాబు, జనార్ధన్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-34 ఏళ్ల తరువాత మళ్ళీ కలుసుకున్న విద్యార్థులు**



**తంబళ్లపల్లి–ఆంధ్రనాడు, జూలై 14:** తంబళ్లపల్లి మండలం కన్నెమడుగు ఉన్నత పాఠశాలలో 1991–92లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 34ఏళ్ల తరువాత సోమవారం రాత్రి మదనపల్లి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంగ్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డ సుమారు 40మందికి పైగా మిత్రులు ఒక చోట చేరి అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మళ్ళీ చిన్న పిల్లల్లా మారిపోయారు.హోదాలను మరచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగ క్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఆనాడు బడిలో చేసిన అల్లరిని నెమరువేసుకుంటూ పరవశించిపోయారు. గురువులు కొట్టిన బెత్తం దెబ్బలు,గోడ కుర్చీలను గుర్తు చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో తరగతి గదుల్లో పిలుచుకునే మారు పేర్లను తలచుకున్నారు. ఉపాధ్యాయులు తోటి మిత్రులతో పోటాపోటీగా సెల్ఫీలు తీసుకుని సందడి చేశారు. మూడున్నర దశాబ్దాల క్రితం బడిలో చేసిన అల్లరిని, మధురానుబూతులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు అలింగణం చేసుకుని ఆనంద భాష్పాలు రాల్చారు. అనంతరం విద్యా బుద్దులు నేర్పి ఉన్నత స్థాయికి చేర్చిన ఆనాటి గురువులు సహదేవ రెడ్డి, కోదండ నాయుడు,సత్తార్ బేగ్, అమరనాథ రెడ్డి లను పూలమాలలు, దుస్సాలువతో ఘనంగా సత్కరించి పాద పూజ చేసి ఆశీర్వాదాలు పొందారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ బ్యాచ్ సహకారంతో పాఠ శాలలో అభివృద్ధి కార్యక్రమాలు చెప్పాడు తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో 1991–92 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌లో మార్పులు..

**- అక్టోబర్ 3న తుది జాబితా విడుదల**

**ఆంధ్రనాడు –తిరుపతి కలెక్టరేట్, జూలై 14:** ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమం షెడ్యూల్‌లో భారత ఎన్నికల సంఘం మార్పులు చేసినట్లు తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) జూన్ 15 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడంతో పాటు క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియ ఆగస్టు 30 వరకు కొనసాగనుండగా, వచ్చిన దరఖాస్తులను సెప్టెంబర్ 28లోగా పరిశీలించి పరిష్కరిస్తారు. అనంతరం అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

అర్హులైన ప్రతి ఓటరు సవరించిన షెడ్యూల్‌ను వినియోగించుకుని తమ వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# మహిళల భద్రతకు 'శక్తిఇండ్' యాప్

**- ఎమ్మెల్యేకు వివరించిన సోము**



**కేవీబీపురం – ఆంధ్రనాడు, జూలై 14:** మహిళల భద్రతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో అభివృద్ధి చేస్తున్న శక్తిఇండ్ టెక్నాలజీస్ యాప్ భవిష్యత్ కార్యాచరణను సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ పండూరు సోము మంగళవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు వివరించారు. మహిళల కోసం రూపొందించనున్న స్మార్ట్ సేఫ్టీ బ్యాండ్, లైవ్ లొకేషన్ షేరింగ్, అత్య వసర అలర్ట్స్, కుటుంబ సభ్యులు, పోలీసులకు తక్షణ సమాచారం చేరే విధానం వంటి భద్రతా ఫీచర్లను వివరించారు. తొలి దశలో తిరుపతి జిల్లాలో శక్తిఇండ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వ సహకారం, నిధులు అందిం చాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ మద్దతు లభిస్తే మహిళల భద్రతకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను వేగంగా ప్రజలకు అందించగలమని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సులు నిలిపేందుకు చర్యలు చేపడుతాం

**- తిరుపతి 1 డిపో మేనేజర్ సురేంద్ర కుమార్**



**ఆంధ్రనాడు – రామచంద్రాపురం, జూలై 14:** రామచంద్రాపురం మండలంలోని మిట్టూరు వద్ద ఉన్న చేకూరు నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు చర్యలు తీసుకున్నామని, ఈ మేరకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని తిరుపతి 1డిపో మేనేజర్ సురేంద్ర కుమార్ అన్నారు.పాఠశాల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలంటూ సోమవారం విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించిన వార్తకు తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ ఆదేశాల మేరకు డి యం సురేంద్ర కుమార్ మండల విద్యాశాఖ అధికారి వి మార్కండేయ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే సునీత లను కలిసి విద్యార్థులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ పుత్తూరు, చిత్తూరు, తిరుపతి డిపో మేనేజర్లకు తిరుపతి– పచ్చికాపలం రోడ్డు మార్గంలో నడిచే ప్రతి ఆర్టీసీ బస్సు చేకూరు నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆపి విద్యార్థులను బస్సులో ఎక్కించుకోవాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులు కూడా క్రమశిక్షణతో బస్సులు ఎక్కి ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఆర్టీసీ అధికారులు ఇచ్చిన హామీతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన



**ఆంధ్రనాడు – నాగలాపురం, జూలై 14:** నాగలాపురం మండలం వేంబక్కం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగలాపురం మండలం అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పోషణ్ బి పడాలివి ప్రోగ్రాము నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ పిల్లల భద్రత, సైబర్ సెక్యూరిటీ, బాల్య వివాహాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ఆంధ్ర ప్రదేశంలో మహిళలు భద్రతకి శక్తి యాప్ ప్రతి ఒక మహిళా డౌన్లోడ్ చేసుకోవాలని, సమాజంలో మహిళల భద్రత అనేది చాలా ముఖ్యమైన అంశం. ఒక సమాజం ఎంత అభివృద్ధి చెందిందో తెలుసుకోవాలంటే, అక్కడ మహిళలు ఎంత భద్రంగా ఉన్నారో చూడాలి. మహిళలు కుటుంబానికి, సమాజానికి మూలస్థంభాలు. కానీ ఇప్పటికీ చాలా చోట్ల మహిళలు వేధింపులు, హింస, అసమానతలను ఎదుర్కొంటున్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలను అమలు చేస్తోందని, మహిళలపై హింసను అరికట్టడానికి ప్రత్యేక చట్టాలు, హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. కానీ చట్టాలు మాత్రమే సరిపోవు, మనలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో మహిళలు సహాయం పొందడానికి 1091, 181 వంటి హెల్ప్‌లైన్లను ఉపయోగించుకోవాలని అలాగే, స్వీయ రక్షణ శిక్షణ కూడా చాలా ఉపయోగపడుతుందని, మన సమాజంలో ప్రతి వ్యక్తి మహిళలను గౌరవించాలని, వేధింపులను చూసి మౌనం పాటించకుండా, వాటిని ఎదిరించాలి అప్పుడు మాత్రమే నిజమైన మార్పు వస్తుందన్నారు. మహిళల భద్రత అంటే సమాజ భద్రత" అనే విషయాన్ని మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, మహిళలు భయంలేకుండా జీవించే సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ANDHRANADU
TELUGU DAILY

బుధవారం
15.07.2026

తిరుపతి – చిత్తూరు
అన్నమయ్య– అనంతపురం
ఆంధ్రనాడు

# ఎల్ నినో ప్రభావం... కుప్పకూలుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

## - ప్రమాదంలో దేశ భవిష్యత్తు





**ఆంధ్రనాడు–పీలేరు,జూలై 13:** భారతదేశం ఒక వ్యవసాయాధారిత దేశం. నేడు సాంకేతిక రంగం, పారిశ్రామిక రంగం, సేవారంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థకు అసలైన వెన్నెముక వ్యవసాయమే. దేశ జనాభాలో దాదాపు సగానికి పైగా ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయం, పశుసంపద, గ్రామీణ ఉపాధిపై ఆధారపడి జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచ వాతావరణ మార్పుల్లో కీలకమైన ఎల్ నినో ప్రభావం భారతదేశానికి కేవలం ఒక వాతావరణ సంఘటన మాత్రమే కాదు; ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలహీనపరచే, దేశ ఆర్థికాభివృద్ధిని మందగింపజేసే ఒక తీవ్రమైన సవాలు.ఎల్ నినో కారణంగా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, భారతదేశ నైరుతి రుతుపవనాల తీవ్రత తగ్గే అవకాశం ఉంటుంది. ఫలితంగా వర్షపాతం అసమానంగా కురవడం లేదా సాధారణం కంటే తక్కువగా నమోదవడం జరుగుతుంది. భారతదేశంలో దాదాపు సగానికి పైగా సాగుభూమి ఇప్పటికీ వర్షాధారంగానే ఉండటంతో, ఈ పరిస్థితి రైతుల జీవితాలపై నేరుగా ప్రభావం చూపుతుంది.వ్యవసాయం ప్రకృతితో ముడిపడి ఉన్న జీవన విధానం. వర్షాలు ఆలస్యమైతే విత్తనాలు వృథా అవుతాయి. వర్షాలు తక్కువగా కురిస్తే మొలకలు నిలవవు. పంట పెరిగిన తర్వాత వర్షాభావం వస్తే దిగుబడి తీవ్రంగా తగ్గిపోతుంది. వరి, వేరుశెనగ, పత్తి, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, కూరగాయలు, మామిడి, అరటి వంటి పంటలు నీటి కొరతతో తీవ్ర నష్టాన్ని చవిచూస్తాయి. రైతు పెట్టుబడి తిరిగి రాక అప్పుల ఊబిలో కూరుకుపోతాడు. కుటుంబ ఆర్థిక స్థితి దెబ్బతింటుంది. పిల్లల చదువు, వైద్యం, కుటుంబ అవసరాలు కూడా భారంగా మారతాయి.వ్యవసాయం దెబ్బతింటే దాని ప్రభావం కేవలం రైతుతోనే ఆగిపోదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం సంక్షోభంలో పడుతుంది. వ్యవసాయ కూలీలకు పని ఉండదు. రోజువారీ కూలీపై ఆధారపడే వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతాయి. ఉపాధి కోసం పట్టణాలకు వలసలు పెరుగుతాయి. గ్రామాల్లో నగదు చలామణి తగ్గిపోవడంతో కిరాణా దుకాణాలు, ఎరువుల వ్యాపారులు, విత్తన దుకాణాలు, వ్యవసాయ యంత్రాల యజమానులు, రవాణా రంగం, చిన్న వ్యాపారులందరూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒక రైతు నష్టపోతే, గ్రామంలోని అనేక కుటుంబాల జీవనోపాధి కూడా ప్రభావితమవుతుందనే విషయాన్ని మనం గుర్తించాలి.పశుసంపదపై కూడా ఎల్ నినో తీవ్ర ప్రభావం చూపుతుంది. పచ్చిమేత లేకపోవడం, తాగునీటి కొరత, అధిక ఉష్ణోగ్రతల వల్ల పశువుల ఆరోగ్యం క్షీణిస్తుంది. పాల ఉత్పత్తి తగ్గుతుంది. పాడి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటారు. గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి అనుబంధ వ్యవసాయ రంగాలు కూడా బలహీనపడతాయి. గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం అందించే ఈ రంగాలు దెబ్బతినడం వల్ల ఆర్థిక అస్థిరత మరింత పెరుగుతుంది.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలహీనపడితే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్రంగా ఉంటుంది. వ్యవసాయ ఉత్పత్తి తగ్గడంతో ఆహార ధాన్యాల సరఫరా తగ్గుతుంది. మార్కెట్లో ధరలు పెరిగి ద్రవ్యోల్బణం అధికమవుతుంది. కూరగాయలు, పప్పుధాన్యాలు, పండ్లు, వంటనూనెల ధరలు సామాన్య ప్రజలకు భారంగా మారతాయి. రైతు నష్టపోయినా వినియోగదారుడు కూడా అధిక ధరల రూపంలో నష్టపోతాడు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో అసమతుల్యతను సృష్టిస్తుంది.ఇంకోవైపు ప్రభుత్వం కరువు నివారణ చర్యలు, పంట బీమా పరిహారం, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకాలు, పశువుల సంరక్షణ వంటి కార్యక్రమాల కోసం భారీగా నిధులు కేటాయించాల్సి వస్తుంది. అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించాల్సిన నిధులు అత్యవసర సహాయక చర్యలకు మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది దేశ ఆర్థిక వృద్ధి వేగాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.వాతావరణ మార్పులు శాశ్వత సవాలుగా మారుతున్న ఈ కాలంలో కేవలం ప్రకృతిని నిందించడం వల్ల ప్రయోజనం లేదు. శాస్త్రీయ వ్యవసాయ విధానాలు, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, చెరువుల అభివృద్ధి, సూక్ష్మ నీటిపారుదల, సేంద్రియ పదార్థాల వినియోగం, వర్షాభావాన్ని తట్టుకునే పంట రకాల ప్రోత్సాహం వంటి చర్యలను అత్యవసరంగా అమలు చేయాలి. ప్రతి రైతుకు ఖచ్చితమైన వాతావరణ సమాచారం, సమయానుకూల సాంకేతిక సలహాలు, పంట బీమా రక్షణ, మార్కెట్ భరోసా అందించాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను పునర్నిర్మించడం ఇప్పుడు దేశానికి అత్యవసర అవసరంగా మారింది.

ఎల్ నినోను మనం ఆపలేము. కానీ దాని ప్రభావాన్ని తగ్గించే సామర్థ్యం మనకు ఉంది. అందుకు ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం అంటే దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే. రైతు సురక్షితంగా ఉంటేనే దేశానికి ఆహార భద్రత ఉంటుంది. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది.ఎల్ నినో ఒక ప్రకృతి సంఘటన మాత్రమే కాదు; అది మన ప్రణాళికా లోపాలను, నీటి నిర్వహణలో ఉన్న బలహీనతలను, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన సంస్కరణలను గుర్తు చేసే ఒక హెచ్చరిక. ఈ హెచ్చరికను ఇప్పుడు పట్టించుకోకపోతే, రానున్న సంవత్సరాల్లో గ్రామీణ భారతం ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక సంక్షోభం మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉంది.

**– బోధిషా వలి ప్రకృతి వ్యవసాయ నిపుణులు**
**పీలేరు**

# ‘నామ్‌స్టే’ను సద్వినియోగం చేసుకోండి

## - సంక్షేమం, భద్రత కోసం కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పథకం
## - అర్హులంతా నమోదు చేసుకుని ప్రయోజనాలు పొందాలి- కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్






**ఆంధ్రనాడు –తిరుపతి కలెక్టరేట్, జూలై 14 :** పారిశుద్ధ్య కార్మికులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘నామ్‌స్టే’ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ, భద్రతా ప్రయోజనాలను పొందాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన నామ్‌స్టే దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కలెక్టర్ పేర్కొన్నారు. వారి గౌరవప్రదమైన జీవనం, సామాజిక భద్రత, ఆర్థిక సాధికారత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నామ్‌స్టే పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద గుర్తింపు కార్డులు, ఈ–శ్రమ్ నమోదు, రూ.5 లక్షల వరకు వడ్డీ రాయితీ రుణం, వ్యక్తిగత రక్షణ పరికరాలు, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా, కార్మికుల పిల్లలకు ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు వంటి పలు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హులైన పారిశుద్ధ్య కార్మికులు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సంబంధిత అధికారుల వద్ద నమోదు చేసుకుని పథకం ప్రయోజనాలు పొందాలని సూచించారు. తిరుచానూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవితో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరి నూనె, డెటాల్ లిక్విడ్, సబ్బులు, గ్లోవ్స్, మాస్కులు తదితర వ్యక్తిగత రక్షణ సామగ్రిని పంపిణీ చేశారు. విధుల నిర్వహణలో రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్య్ర కమంలో జిల్లా పంచాయతీ అధికారి సుశీలదేవి, జిల్లా స్థాయి పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) సురేష్ నాయుడు, సంబంధిత శాఖల అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు



**ఆంధ్రనాడు–ఆదోని,జూలై14:** ఆదోని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కె.ఉమాపతినాయుడు సూచనలతో ఆదోని పట్టణంలోని 114,115,116,117 బూత్‌లలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆదోని మున్సిపల్ కమిషనర్,బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు),లితెలుగుదేశం పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు)లితో కలిసి బూత్‌లలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆదోని 5వ క్లస్టర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అంజని,వార్డు నాయకులు,యూనిట్ సభ్యుడు వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని,ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు,చేర్పులు చేసుకోవాలని నాయకులు సూచించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పూజలు



**తంబళ్లపల్లి–ఆంధ్రనాడు, జూలై 14:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భుజాలకు జరిగిన శస్త్రచికిత్స నుంచి త్వరగా కోలుకుని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తంబళ్లపల్లి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లయ్యకొండలో జనసేన నేతలు పూజలు నిర్వహించారు.మంగళవారం జనసేన నియోజకవర్గ నేత సద్దికూటి హరినాథ్ ఆధ్వర్యంలో మల్లయ్య కొండకు చేరుకొని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పవన్ త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి రావాలని టెంకాయలు కొట్టి మల్లికార్జున స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు రాజారెడ్డి,రఘు, విజయ్ కుమార్ రెడ్డి, సురేశ్, జనసేన రాజంపేట పార్లమెంటు అబ్జర్వర్ల కమిటీ సభ్యులు శంకర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 12వ పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

## - ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద పికెటింగ్
## - ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్





**ఆంధ్రనాడు –తిరుపతి కలెక్టరేట్, జూలై 14 :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, ఆలస్యం జరిగితే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని తిరుపతి జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన పికెటింగ్ కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎస్. చిరంజీవి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ.20 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, 2025 బదిలీల్లో ఇంకా రిలీవ్ కాని ఉద్యోగులను తక్షణమే రిలీవ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇన్–సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయడంతో పాటు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీటీఏ ట్రెజరర్ రఘునాథ చక్రవర్తి జీవో నెం.342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు స్టడీ లీవ్ సౌకర్యాన్ని పరిమితులు లేకుండా అమలు చేయాలని కోరారు. జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్. సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ జనరల్ దక్కిలి సిద్ధయ్యతో పాటు పలువురు నాయకులు, వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P., Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733